# దొంగలు

ఇవాళ తెల్లవారుజామున కాంతమ్మగారింట్లో దొంగలు పడ్డారు- అది కాంతమ్మగారిల్లని తెలియక. పడిన వెంటనే దొంగలు పట్టుబడ్డారు. ఒకడికి పదిహేనేళ్ళు. రెండో వాడికి పదేళ్ళు. వాళ్ళపని ఇంట్లోకి ప్రవేశించి బయట వదిలేసిన బక్కెట్లూ. బాయిలర్ గరిటలూ. సబ్బులూ వగైరా చిన్న చిన్న సామాను దొంగిలించడమే. ఆఖరికి ఖాళీ సీసా దొరికినా సరే.

దొంగల్ని స్థంభానికి కట్టేశారు. ఆ పసిపిల్లలిద్దరూ నలుగురిచేతా దెబ్బలూ. తిట్లూ తిన్నారు. అంతవరకూ వాళ్ళు దొంగి



లించిన సామాను ఇప్పుడు కాంతమ్మ గారింట్లోనే ఉన్నాయి- ఒక ప్లాస్టిక్ బకెట్టూ రెండు బాయిలర్ గరిటెలూ. నాలుగయిదు ప్లాస్టిక్ మగ్గులూ. ఒక ఇత్తడి చెంబూ. తదితర చెత్తాచెదారమూ. పోలీసులకు ఫోను చేశాడు కాంతమ్మ భర్త పరంధామయ్య. పోలీసులు వచ్చి పిల్లలిద్దరినీ. వాళ్ళ సామానునీ తీసుకుపోయారు.

స్నానానికని బాత్రూమ్‌కి వచ్చిన పరంధామయ్యగారు నిర్ఘాంతపోయారు. కాంతమ్మని కేకేసి. "ఏమేవ్! ఇత్తడి చెంబెక్కడిదే?" అని అడిగారు. కాంతమ్మగారు. "ఏంటా గావుకేకలు. నెమ్మదిగా మాట్లాడండి. ఇంకా నయం ఎవరన్నా విన్నారు కారు. పోలీసులొచ్చే లోపల ఆ గుంట వెధవలు తెచ్చిన సరుకులో ఇది కాస్త బాగుంటేనూ.... అయినా పోనిద్దురూ. మనం తీసుకోకపోయినా పోలీసులే లాగేసుకానే వాళ్ళుగా?" అవాక్కయిపోయాడు పరంధామయ్య.

—పి. ఆనందకిషోర్

ఉన్నారని అనుకున్నాం అందరం. కానీ ఈ మధ్య సైంటిఫిక్ సర్కిల్స్‌లో ఒక పుకారు వచ్చింది. ఎక్స్‌క్యూజ్‌మీ! డాక్టర్ శోధన గారు తను ఈమధ్య చేస్తున్న వర్క్ గురించి మీకేమైనా చెప్పారా అపురూపా?"

"వై ద హెల్! నాతో ఎందుకు చెబుతుంది?"

విచారంగా తల ఊపాడు ప్రొఫెసరు.

"అవును మీకేకాదు. మరే ప్రాణికీ చెప్పలేనంత రహస్యమైన పరిశోధన అది! బాక్టీరియల్ వార్‌ఫేర్‌కి పనికివచ్చే భయంకరమైన విషక్రిమిని. మనకు ఇంతవరకూ తెలిసిన ఏ యాంటీబయోటిక్స్‌కి గానీ. విరుగుళ్ళకిగానీ లొంగని విషక్రిమిని. మీ మమ్మీ సృష్టించే ప్రయత్నంలో ఉన్నారని గుసగుసలు బయలుదేరాయి. ఏ కారణం వల్లో డాక్టర్ శోధన హఠాత్తుగా మారిపోయారు. స్త్రీ పురుషుల సృష్టికార్యంతో నిమిత్తం లేకుండానే మనుషులని సృష్టించడం పర్‌ఫెక్ట్ చేసి. సులభతరం చేసిన డాక్టర్ శోధన. ప్రాణం తీసే ప్రాణులని సృష్టించడం కోసం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారు— దాదాపు ఆరు నెలల నుంచి! ఆ క్రిమిని ప్రయోగిస్తే దేశాలకు దేశాలే నిర్జీవమైపోతాయి ఒక్క రోజులో. డాక్టర్ శోధన హఠాత్తుగా ఎందుకు ఇలాంటి పరిశోధన మొదలెట్టారో ఎవరికీ ఊహకి అందటంలేదు".

అజిత్ చిన్నగా దగ్గాడు.

"ప్రొఫెసర్! మీకు గుర్తుండే ఉంటుంది. సరిగ్గా ఆరు నెలల క్రితమే ఆకాశంలో ఒక యూ. ఎఫ్. ఓ. కనబడింది — చాలా సంవత్సరాల తర్వాత. మళ్ళీ మా నాన్నగారు చనిపోయిన రోజే ఆ యూ. ఎఫ్. ఓ. కనబడింది.

"షిట్!" అన్నాడు కమిషనర్ విక్రం పెదాల బిగువున. "నేను అలాంటి సిల్లీ థింగ్స్‌ని నమ్మను."

ప్రొఫెసర్ నవీన్ అతన్ని వారిస్తూ అజిత్‌తో సౌమ్యంగాఅన్నాడు "యూ.ఎఫ్. ఓ-అంటే అన్ అయిడెన్‌టిఫైడ్ ఫ్లయింగ్ ఆబ్జెక్ట్స్. వేరే గ్రహంనుంచివచ్చే ప్రాణులు ఉపయోగించే ప్రయాణ సాధనాలు ఫ్లయింగ్ సాసర్లు ఎగిరే పళ్ళాలు అని వ్యవహరిస్తుంటారే జనం—అవేనా మీరు చెప్పేది?"

"యా! సరిగ్గా మా నాన్నగారు చనిపోవడానికి రెండు గంటల ముందర...."

వాళ్ళ మాటలు పూర్తిగా మనసులోకి ఎక్కడంలేదు అపురూపకి. అల్లకల్లోలంగా ఉంది మనసు. అమ్మ ఏమయిపోయింది? తప్పించుకుపోయిన రాబొట్‌కీ. అమ్మ కని పెట్టిన విషక్రిమికీ. ఆకాశంలో కనబడ్డ ఫ్లయింగ్ సాసరుకీ ఏమిటి సంబంధం?

"వెల్ మిస్టర్ అజిత్" అన్నాడు ప్రొఫెసర్ నవీన్. "ఎగిరే పళ్ళాల్లాంటి వాహనాలనీ. వాటిలో వచ్చిన గ్రహాంతర వాసులనీ చూశామని లక్షోపలక్షల రిపోర్టులు ఉన్నాయి. కానీ వాటిలో నూటికి నూరుశాతం కరక్టే అని ఋజువయిన రిపోర్టు ఒక్కటీ లేదు. ఒక్కోసారి చిత్రమైన వాతావరణ పరిస్థితుల్లో విమానాలూ. ఉల్కలూ. పక్షుల గుంపులూ. వాతావరణ పరిశోధనకి ఉపయోగించే బెలూన్లూ— ఇవన్నీ ఫ్లయింగ్ సాసర్ల లాగా భ్రమని కలిగిస్తాయి." అని వాక్యం పూర్తి చేయకుండానే. "అరే! అదేమిటి?" అన్నాడు నిటారుగా నిలబడుతూ.

హఠాత్తుగా పెద్ద గాలిదుమారం లేచింది.

ఆ వెంటనే గుండెలమీద సమ్మెటతో కొడుతున్నట్లు గిట్టల చప్పుడు! యముడి వాహనంలా ఉన్న ఎనుబోతు ఒకటి వెర్రెత్తినట్లు పరుగెత్తివెళ్ళింది.

ఆ వెనకాతలే ఒక ఆవుల మంద! విహ్వలంగా ఉరుకులు పెట్టింది.

కుక్కలన్నీ సామూహికంగా శోకాలు పెట్టడం మొదలెట్టాయి. చెట్లమీద వున్న పక్షులన్నీ విలవిల్లాడుతూ ఒక్కసారిగా గాల్లోకి లేచాయి.

అప్పుడు—

చిత్రంగా. సూర్యుడు పశ్చిమాన ఉదయిస్తున్నట్లు-

ఆకాశం అద్భుతమైన కాంతితో ప్రకాశవంతంగా అయింది. పది లక్షల వాట్ల ఆర్క్ లైటు వెలిగినట్లు బ్రహ్మాండమైన మెరుపు వచ్చింది.

ఆకాశంలో కనబడుతున్న ఆ తీవ్రమైన తేజస్సుని చూడలేక అందరి కళ్ళు చీకట్లు కమ్మాయి.

కొద్ది సేపటి తర్వాత ఆ కాంతి తీక్షణత తగ్గి లేత నీలం రంగుకి మారింది. మబ్బుల అంచున మెరుస్తూ నిశ్చలంగా నిలబడిన వెండి పళ్ళెం లాంటిది ఒకటి కనబడింది.

అందరూ నిశ్చేష్టులై చూస్తున్నారు.

సరిగ్గా రెండుక్షణాలు అలా కనబడిందిఅది. ఆ తర్వాత కాంతివేగంతో పయనిస్తూ కన్నుమూసి తెరిచేలోగా అదృశ్యమైపోయింది.

ఇప్పుడు నిర్మలంగా వుంది ఆకాశం. సెకండ్ల క్రితం అక్కడ అంత "డ్రామా" జరిగిన సూచనే లేదు.

"ఏమిటది? వాట్ ద హెల్ ఈజ్ దట్?" అన్నాడు ప్రొఫెసర్ కళ్ళు నులుముకుంటూ

"ఫ్లయింగ్ సాసరు కావచ్చు!" అన్నాడు అజిత్.